## ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక


మాట్లాడుతున్న అధ్యక్షుడు సాంబు

గూడూరు, జనవరి 29: జిల్లా తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గ జిల్లా అధ్యక్షుడిగా సాంబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చక్రవర్తి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షుడిగా విష్ణు, ప్రధాన కార్యదర్శిగా విక్రమ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమేశ్, జాయింట్ సెక్రటరీగా కవిత, కోశాధికారిగా సత్యం ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా జవహర్, మురళి, కోటేశ్వర్, శ్రీనివాస్, సమ్మయ్య వ్యవహరించారు.

## సేవాలాల్ సేన కారు యూనియన్ పట్టణ అధ్యక్షుడిగా ప్రసాద్


ప్రసాద్‌నాయక్‌కు నియామకపత్రం అందజేస్తున్న సేవాలాల్ సేన నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : సేవాలాల్ సేన కారు యూనియన్ పట్టణ అధ్యక్షుడిగా బానోత్ ప్రసాద్ నాయక్‌ను ఏకగ్రీవంగా నియమితులయ్యారు. సోమవారం పట్టణ కేంద్రంలోని గుగులోత్ నందు అధ్యక్షతన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దరావత్ వెంకన్న నియామక పత్రాన్ని అందజేశారు. మోతీలాల్, రాంబాబు, సురేష్, బావుసింగ్, సతీష్, కిషన్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ మండల బాధ్యులు బాలాజీ, వెంకటేశ్వర్లు

## విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

గార్ల, జనవరి 29: ఫిబ్రవరి 11, 12 తేదీల్లో జరిగే విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎస్ మండల బాధ్యులు బాలాజీ, వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విద్య వైజ్ఞానిక మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరి, వెంకటరెడ్డి, వజ్రం నాగేశ్వరావు, లక్ష్మీదేవి, అనురాధ, శ్రీనివాస్, తులసీదాసు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా

- తొర్రూరు, వడ్డెకొత్తపల్లిలో 66 మందికి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- వడ్డెకొత్తపల్లిలో జీపీ భవన ప్రారంభోత్సవం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి


తొర్రూరులో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు/పెద్దవంగర, జనవరి 29 : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరు మండల పరిషత్ కార్యాలయంలో 50 మందికి, పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లిలో సోమవారం 16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. వడ్డెకొత్తపల్లిలో రూ.20లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లికి నగదుతోపాటు ఇకపై ఇందిరమ్మ కానుకగా తులం బంగారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించి, బడ్జెట్ కేటాయింపులు చేశారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని చెప్పారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, రాబోయే రోజుల్లో మిగతావి కూడా అమలు చేస్తామన్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడేది లేదన్నారు. నిరుద్యోగ యువతను ఆదుకోవడమే లక్ష్యమని, అందుకు అనుగుణంగా మండలంలోని గుర్తూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, ఖరీఫ్‌లో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు ఇచ్చి రైతుల కళ్లల్లో ఆనందం నింపాలన్నది తన ఆకాంక్ష అని, అందుకు తొలి అడుగు వేశానని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా సక్రమంగా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు అవుతుందన్నారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ ఎంపీపీ ఇట్టె శ్యాంసుందర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, మండల కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, ఎంపీవో గౌస్, సర్పంచ్‌లు మల్లారెడ్డి, గూడెల్లి సోమనర్సమ్మ, కడెం యాకయ్య, ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, శ్రీనివాసరావు, గుగులోత్ శంకర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, పెద్దవంగర ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ ఎన్.ప్రవీణ్‌రావు, ఎంపీటీసీ ఎస్.ఝాన్సీ, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయులు


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర శాఖ తరపున సోమవారం పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో 3 ద్వారా స్థానిక గిరిజనులకే నియామకాలు, పదోన్నతులు కల్పించాలని, రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బానోతు వీరునాయక్, మాలోత్ శివనాయక్, రాజ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లాల వారీగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయపోస్టులను భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో నందు గంధసిరి జ్యోతిబాస్, బానోత్ సింహాద్రి, రాజేశ్, తరుణ్, సునీల్ పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సులుగా 11మంది ఎంపిక

కురవి(సీరోలు), జనవరి 29: స్టాఫ్ నర్స్ ఉద్యోగ ఫలితాల్లో ఉమ్మడి కురవి మండలం నుంచి 11 మంది ఎంపికయ్యారు. సీరోలు మండలంలోని కొత్తూరు(సి) గ్రామానికి చెందిన ఐదుగురు ఎంపికయ్యారు. యానాల రాజీవ్‌రెడ్డి, సత్యపావని, పసునాది వీరేశ్, సౌజన్య దంపతులతోపాటు మాచర్ల లక్ష్మి ఎంపికయ్యారు. తాళ్లసంకీసకు చెందిన చిప్పరపల్లి ఉమ, ఉప్పరిగూడెంకు చెందిన గంట వరలక్ష్మీ, తట్టుపల్లికి చెందిన కట్ల కవిత, కురవికి చెందిన చిలుకబత్తిని జ్యోతి, మొద్దుగులగూడేనికి చెందిన దుండ్ర భవానీ స్టాఫ్‌నర్సులుగా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికవడంపై వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు

డోర్నకల్, జనవరి 29: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో వీరబాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులకు పరీక్షలు చేయించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, సూపర్‌వైజరు వెంకన్న, లింగ్ వర్కర్ లక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో సోమవారం జరిగింది. రూరల్ ఎస్సై–2 కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొట్లతండాకు చెందిన బానోత్ పద్మ వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. తన కుమారుడి భార్య సరితకు పక్షవాతం రావటంతో హాస్పిటల్‌లో వైద్యానికి రూ.7లక్షలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోయింది. ఆర్థిక ఇబ్బందులు పెరిగి మనస్తాపం చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కుమారుడు సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


అనిల్ (ఫైల్)

కురవి, జనవరి 29: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుల్స్యాతండా గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ అనిల్ (26) ఆదివా రం రాత్రి బైక్‌పై మహబూబాబాద్ నుంచి ఇంటికి వస్తున్నాడు. పెద్దచెరువు మత్తడి మూల వద్ద సైన్‌బోర్డుకు వాహనం అదుపుతప్పి ఢీకొనగా అతడి చేయి రోడ్డుపై తెగిపడింది. అతడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి కి తరలించారు. వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందున్నాడు. మృతుడి పెద్దనాన్న మాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## టిప్పర్ ఢీకొని బ్యాంకు ఉద్యోగికి గాయాలు

గూడూరు, జనవరి 29: టిప్పర్ ఢీకొని బ్యాంకు ఉద్యోగికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని బొల్లేపల్లి సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. యూనియన్ బ్యాంకు గూడూరు బ్రాంచిలో క్యాషియర్ బానోత్ రవి విధులను ముగించుకుని తన బైక్‌పై సొంతూరైన కేసముద్రం మండలానికి బయల్దేరాడు. మండలంలోని బొల్లేపల్లి పరిధి బతుకమ్మ విగ్రహం వద్ద వెనుక నుంచి టిప్పర్ ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే కింద పడ్డాడు. టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వేగంగా వెళ్తుండడంతో స్థానికులు వెంబడించి అడ్డుకున్నారు. డ్రైవర్ మద్యం తాగి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బ్యాంకు సిబ్బంది చేరుకొని రవిని కారులో స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. అతడి కాలు, చేయి విరిగినట్లు సమాచారం. మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తరలించారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక


జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

కేసముద్రం, జనవరి 29 : వరుణ్‌తేజ్, ఐశ్వర్య జాతీయస్థాయి నెట్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీ వివేవకవర్ధిని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చిర్ర ఏకాంతంగౌడ్ ఓ ప్రకటనలో తెలిపా రు. ఇటీవల నాగార్జునసాగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో వారు పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 31న మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, నవీన్‌కుమార్, పీఈటీ లక్ష్మణ్, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి అభినందించారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కేసముద్రం, జనవరి 29 : లయన్స్ క్లబ్ మహబూబాబాద్ అధ్యక్షుడు మాదవపెద్ది వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్నారం, ధర్మారంతండా, తాళ్లపూసపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న 120మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లను సోమవారం అందించారు.లయన్స్ క్లబ్ సభ్యులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్రీధర్, అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయులు నాగనబోయిన వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశ్, పట్నాల సత్యనారాయణ, వెంకట్రావ్ ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, పెరిగిన జనాభాకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని, మల్టీవర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ స్పృహను పెంచాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహను పెంచాలని జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8, 9 తరగతుల విద్యార్థులకు మంగళవారం నుంచి ఫిబ్రవరి 24 వరకు పర్యావరణ పరిరక్షణపై వివిధ కార్యక్రమాలను నిర్వహించి, తద్వారా వారి తల్లిదండ్రులను చైతన్యం చేయాలని కోరారు.

## కల్వల పాఠశాలలో వైద్య శిబిరం

కేసముద్రం, జనవరి 28 : మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌బీఎస్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమియా ముక్తీభారత్ కార్యక్రమంలో భాగంగా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు రక్తహీనత లోపాన్ని గుర్తించేందుకు 122 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. కొందరికి అవసరమైన మందులు అందించి, మరి కొందరిని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి రెఫర్ చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ఆర్‌బీఎస్ సిబ్బంది సునీత, ఏఎన్ఎంలు సుమలత, హేమలత, ఆశా కార్యకర్తలు పద్మ, రజిత, నాగమణి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**VEHICLES FOR SALE**
SUZUKI GIXXER/ NEW/ 2022-TS03A RTR4257, HONDA CB SHINE DISC/ NEW/ 2023-TS24 LTR4357, BAJAJ PULSAR 125CC NEON/ NEW/ 2020-TS04FJ3426, EICHER PRO 1110 H CAB& HSD 19 FT BSIII/USED/2016-TS04UB3375, HONDA SHINE DRUM/ NEW/ 2023-TS26 H3648, HERO HF DELUX/ NEW/ 2022-TS25ETR9869, BAJAJ PULSAR 150 CC /NEW/2021-TS03 FB8413, HERO SPLENDOR PLUS/NEW/2022-TS26H0178, HERO GLAMOUR DRUM SELF/ USED/ 2020-TS24 D5912, HERO SPLENDOR PLUS XTEC/ NEW/ 2022-TS24H0847, TVS XL 100/ NEW/ 2023-TS24 NTR3978.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

## మంత్రి సురేఖకు ఇల్లెందు ఎమ్మెల్యే వినతి

బయ్యారం, జనవరి 29: గంధంపల్లిలోని రామాలయాన్ని ఎండోమెంట్ శాఖ ఆలయంగా గుర్తించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. కలిసిన వారిలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

## లయన్స్ క్లబ్ అన్నదానం

కేసముద్రం, జనవరి 28: హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రానికి చెందిన రుద్ర శ్రీకాంత్ సహకారంతో బ్రహ్మంగారి తండాలో అన్నదానం చేశారు. లయన్స్ మండల అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్, లయన్స్ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, పరంకుశం శ్రీహరి, వెంకటేశ్వర్లు, కోసల జనార్దన్, యర్రం శ్రీరాములు, చింత కరుణాకర్, లక్కాకుల సత్యనారాయణ, పద్మ, బాలునాయక్, కొడకండ్ల ప్రభాకర్, గోపి ఉన్నారు.

## తాళ్లూరి నర్సింహరావు 10వ వర్ధంతి

గార్ల, జనవరి 29: కామ్రేడ్ తాళ్లూరి నర్సింహరావు 10వ వర్ధంతిని సోమవారం బుద్దారం చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, భూక్యా హరి, కొండల్‌రావు పాల్గొన్నారు.

## రేపు పెద్దవంగర మండల సమావేశం

పెద్దవంగర, జనవరి 29: ఈనెల 31న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో రావాలని కోరారు.

## సమ్మె విజయవంతం చేయాలి

కురవి, జనవరి 29: కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో గుగులోత్ సరోజ అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, గోనెల గోపయ్య, గుండోజు ఉపేంద్రాచారి, మాద మల్లయ్య, ముక్కెర్ల లింగన్న, మేకల మహేశ్ పాల్గొన్నారు.

## 'డబుల్ బెడ్‌రూం' డబ్బులు ఇప్పించండి

### చిన్నగూడూరు పోలీస్‌స్టేషన్‌లో మహిళ ఫిర్యాదు

చిన్నగూడూరు, జనవరి 20: డబుల్ బెడ్‌రూమ్ ఇంటి కోసం కట్టిన డబ్బులు ఇప్పించాలని మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసింది. బాధితురాలు కొడిదల సత్తెమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి గత ప్రభుత్వం 100 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసింది. తనకు ఇల్లు కావాలని స్థానికుడైన దారాసింగ్‌ను కోరగా రూ.1.70లక్షలు చెల్లిస్తే 9నెలల్లో కట్టించిన ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో మొత్తం డబ్బులు చెల్లించింది. రెండేళ్లు గడిచినా అతడు ఇల్లు ఊసే ఎత్తకపోవడంతో తిరిగి డబ్బులు చెల్లించాలని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. గ్రామస్తులు తహసీల్దార్ వద్దకు వెళ్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు విషయంపై అడగ్గా, లబ్ధిదారుల ఎంపిక చేపట్టలేదని ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. నిరుపేదనైన తాను ఇంటికోసం కట్టిన డబ్బులు తిరిగి ఇప్పించాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## బాలలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బయ్యారం, జనవరి 29: బాలలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. మండలంలోని కొత్తపేట జడ్పీఎస్ఎస్‌లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో అమ్మాయిలకు రక్షణ కరువైందని, వారిపై లింగ వివక్ష చూపుతున్నారని తెలిపారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా వంటి అంశాలతో హెల్ప్‌లైన్ నంబర్స్ 1098, 181, 100, 1930 గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పూనేం వెంకటేశ్వర్లు, స్టాఫ్ సంధ్యారాణి, రాకేశ్ పాల్గొన్నారు.

## భీమునిపాద జలపాతాన్ని సందర్శించిన డీఎఫ్‌వో


జలపాతం వద్ద డీఎఫ్‌వో కుటుంబ సభ్యులు

గూడూరు, జనవరి 29: మండలంలోని పర్యాటక ప్రాంతమైన భీమునిపాద జలపాతాన్ని మహబూబాబాద్ డీఎఫ్‌వో రవికిరణ్ సోమవారం సందర్శించారు. మండలంలోని సీతానగరం గ్రామ పరిధి కొమ్ములవంచ శివారులోని అటవీప్రాంతంలోని భీమునిపాద జలపాతం జాలువారుతోంది. ప్రస్తుతం మేడారం భక్తులు సందర్శిస్తున్నారు. సోమవారం రవికిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి అక్కడి సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. డీఎఫ్‌వో వెంట అటవీశాఖ అధికారులు ఎఫ్‌ఆర్‌వో సురేష్, డీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా, సాంస్కృతిక పోటీలు


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చిన్నగూడూరు జనవరి 29: మండల కేంద్రంలోని గ్లోబల్ స్కూల్‌లో సోమవారం పాఠశాల వార్షికోత్సవాన్ని పురిష్కరించుకుని క్రీడా, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందించారు. పాఠశాల కరస్పాండెంట్ కాలునాయక్ మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


డోర్నకల్: బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం నర్సింహరావు

డోర్నకల్, జనవరి 29: ఇంగ్లిష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన మండల స్థాయి స్పెల్ విజార్డ్ టెస్టు, డ్రామా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డోర్నకల్ జడ్పీహెచ్‌ఎస్‌లో మొదటి బహుమతి ఎండీ బెనజీర్ రష్ట (జడ్పీహెచ్‌ఎస్ డోర్నకల్), రెండో బహుమతి ఏ.లావణ్య (చిల్కోడు మోడల్ స్కూల్) సాధించారు. డోర్నకల్ జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బండి నర్సింహరావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఎల్టా మండల కన్వీనర్ సోమనబోయిన శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు సుంకర శ్రీనివాసరావు, దేవుల, బాల మురళీకృష్ణ, గ్లోరీ, శేషుకుమారి పాల్గొన్నారు.

**కురవి :** సీరోలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సీరోలు మండల ఎల్టా కన్వీనర్ వీ భాస్కరరావు, కో కన్వీనర్ శ్రీమతి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కొత్తూరు(సీ) పాఠశాలకు చెందిన ఎం.జయశ్రీ ప్రథమ, కాంపల్లి విద్యార్థిని సీహెచ్ వేదాక్షరి ద్వితీయ, సీరోలు విద్యార్థిని బీ సంజన తృతీయస్థానం గెలుచుకున్నారు. డ్రామా పోటీల్లో కాంపల్లి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా, సీరోలు విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు. స్ట్రీమ్ టులో రెసిడెన్షియల్ విభాగంలో ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జాహ్నవి స్పెల్ విజార్డ్ కాంపిటీషన్‌లోప్రథమ స్థానంలో నిలిచింది. న్యాయ నిర్ణేతలుగా సీరోలు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బీ బంగారి, సోమనాథ రాజు, రవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

**బయ్యారం:** మండలంలోని గంధంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో వెంకట్రాంపురం పాఠశాలకు చెందిన ఎన్.అభినయ్ (9వ), కేబీడీబీజీకి చెందిన ఉదయశ్రీ ప్రథమ బహుమతి పొందారు. డ్రామా కాంపిటీషన్‌లో హేమశ్రీ, పి.ఉదయశ్రీ అండ్ టీమ్ గెలుపొందగా ప్రశంసాపత్రాలు అందించారు. హెచ్‌ఎం దేవేంద్రాచారి, ఎల్టా మండల కన్వీనర్ గాడిపల్లి శ్రీను, కో కన్వీనర్ వీ వీరన్న, ఎన్.సాధ్వీమణి బి.స్వప్న పాల్గొన్నారు.

**నెల్లికుదురు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో స్పెల్ విజార్డ్ పోటీల్లో ఆలేరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని బి.వెన్నెల, కేజీబీవీకి చెందిన జీ.జ్యోత్స్న, డ్రామా పోటీల్లో ఆలేరు జిల్లా పరిషత్ పాఠశాల, నెల్లికుదురు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈఎల్‌టీఏ కన్వీనర్ బి.మోహన్ బాబు, కోకన్వీనర్ టీ.మధు, హెచ్‌ఎం ఎం.రవి పాల్గొన్నారు.

**కురవి(సీరోలు) :** సీరోలు మండల స్థాయిలో నిర్వ హించిన చేకుముకి టాలెంట్ టెస్టులో కొత్తూరు(సీ) ఉన్నత పాఠశాల విద్యార్థులు నాయిని శ్రీశాంత్, కొండలే ఉషశ్విని, కొండలే ఉషాచరణ్ మండల ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం లచ్చిరాంనాయక్ తెలిపారు.

**గార్ల:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి బీ శ్రావణి, రెండోబహుమతి శ్రీవర్షి, మూడో బహుమతి అమృత, డ్రామా పోటీల్లో మొదటి బహుమతి పోచారం జడ్పీ హెచ్‌ఎస్, రెండో బహుమతి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఎల్టా మండల కన్వీనర్ లోకేశ్, కో కన్వీనర్, సెల్వరాజ్ పాల్గొన్నారు.